# <u>పత్రికా ప్రకటన</u>

తేది.06.09.2017.

## <u>స్కూలు నుండి అదృశ్యమైన మైనర్ బాలికలు సురక్షితం</u>

### <u>ఫిర్యాదు అందుకున్న 5 గంటలలోపే చేధించిన పోలీసులు</u>

ది. 05. 09. 2017న నున్న పోలీస్‌స్టేషన్ పరిధి, పాయకాపురం, ఎల్.బి.ఎస్ నగర్‌లోగల పుచ్చలపల్లి సుందరయ్య మున్సిఫల్ హైస్కూలు నందు 9వ తరగతి చదువుతున్న స్నేహితురాళ్ళు అయిన ముగ్గురు మైనర్ బాలికలు ఉదయం 09.00 గంటలకు స్కూల్‌కని ఇంటి దగ్గరనుండి బయలుదేరి స్కూలుకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని రాత్రి 10.00 గంటలకు మైనర్ బాలికల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన నున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది.

కేసు నమోదు చేసుకున్న నున్న పోలీసులు ఇంచార్జ్ ఏ.సి.పి. నార్త్ శ్రీ వి.వి.నాయుడు గారి ఆధ్వర్యంలో నున్న సిబ్బంది దర్యాప్తు చేయడం ప్రారంబించారు. దర్యాప్తులో బాగంగా నున్న పోలీసులు పుచ్చలపల్లి సుందరయ్య మున్సిఫల్ హైస్కూలు హెడ్ మాస్టార్, తల్లిదండ్రులు మరియు తోటి విధ్యార్ధినుల నుండి వివరాలను సేకరించి దర్యాప్తును ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీసు వారికి వచ్చిన సమాచారంతో సదరు మైనర్ బాలికలు ప్రాజెక్ట్ పనిమీద బయటకు వెళ్ళినను తల్లిదండ్రులు అనుమానించి మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటినుండి వెళ్ళి పోయినట్లు పోలీసులకు సమాచారం అందిన వెంటనే కేవలం ఫిర్యాదు అందిన 5 గంటలలోపే ముగ్గురు మైనర్ బాలికలను సురక్షితంగా అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అదుపులోనికి తీసుకున్న మైనర్ బాలికలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.

నగర ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా.. యుక్త వయస్సులో (మైనర్లు) ఉన్న బాలికలు చిన్న చిన్న విషయాలు లేక మందలింపులకే క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి దారితీస్తూన్నాయి. ఈ విధంగానే సదరు మైనర్ బాలికలు వెళ్ళిపోయారు. పాఠశాల మరియు కళాశాల యాజిమాన్యం విధిగా విధ్యార్ధులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లలలో వచ్చే మార్పులను చర్యలను గమనిస్తూ, వారితో స్నేహంగా ఉండాలి. వారి పిల్లల బాగోగుల గురించి ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులు ఆరా తీయాలి. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పిల్లల మనోబావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలి. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి అవసరాలను గుర్తించాలి తప్ప ప్రతిదానికి దండించే విధంగా ప్రవర్తించరాదు. పిల్లల ముందు తల్లిదండ్రులు చులకన అయ్యేవిధంగా ప్రవర్తించరాదు.

మైనర్ బాలికల మిస్సింగ్ కేసును చేధించడంలో కీలకంగా వ్యవహరించిన నున్న పి.యస్. సిబ్బందిని అధికారులు అభినందించారు.

---xx---